GSTIN-NO:36FKPSI306PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
గురువారం , జులై 24, 2025
పేజీలు 3

# తాలిపేరుకు పోటెత్తిన వరద

**-15 గేట్లు ఎత్తి నీటి విడుదల**



**టీ మీడియా, జులై 23 ,చర్ల:** ఎగువ ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద పోటెత్తింది. తాలిపేరుతో పాటు చింత వాగు, పగిడి వాగు, రోటెంత వాగు, రాళ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు బుధవారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 28వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు.తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద పరవళ్లు తొక్కుతూ ఉండటంతో దిగువ తేగడ వద్ద లో లెవల్ చప్టా నీటమునిగింది. వరద పరిస్థితిని ఏఈ సంపత్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈతవాగు వరద రోడ్డుపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు రామచంద్రాపురం, బత్తినపల్లి, బట్టి గూడెం తదితర గ్రామాల్లో వాగులు పొంగుతున్నాయి.



# కుండపోత వర్షం

## ప్రమాదకర స్థాయిలో బొగత జలపాతం

**-నిలిచిపోయిన రాకపోకలు**

**-వసతి గృహాన్ని చుట్టుముట్టిన నీరు**

**టీ మీడియా జులై 23 ,ములుగు ప్రతినిధి :** వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీవర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు అలుగు పారుతున్నాయి. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు చోట్ల రహదాలకు కోతలు ఏర్పడి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ములుగు జిల్లా వెంకటాపురంలో అత్యధికంగా 25.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. జిల్లాలోని వాజేడు, కన్నాయి గూడెం, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలంలో రాత్రి నుంచి వర్షం కురుస్తూనే ఉంది. భారీ వర్షానికి వెంకటాపురం-భద్రాచలం ప్రధాన మార్గంలో రాళ్లవాగు వంతెనపై తాత్కాలికంగా వేసిన దారికి కోత పడింది.దీంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. మంగపేట మండలంలోని రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి అత్తచెరువు తూమ్ లీకేజీ కావడంతో మల్లూరు గ్రామంలోని కొన్ని ఇళ్లలోకి మోకాళ్ల లోతు నీరు చేరింది. దీంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. భారీ వర్షాలకు మంగపేట మండలం రమణక్కపేటలో ఇల్లు కూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఏటూరునాగారంలో ఒర్రెలు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది.

**చెరువులు, కుంటల్లోకి భారీగా వరద నీరు**

హనుమకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. వర్షాలతో చెరువులు కుంటల్లోకి భారీగా వరదనీరు చేరుతుంది. వర్షం కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మున్నేరు, ఆకేరు, పాకాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గార్ల మండల శివారులో లోలెవల్ బ్రిడ్జిపై నుంచి పాకాల ఏరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గార్ల మండల కేంద్రం నుంచి మద్దివంచ, రాంపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పులిగుట్టతండా, కొత్తతండా, రాముతండా, హెూల్యతండాలకు వాహన రాకపోకలు నిలిచాయి.

**వసతి గృహాన్ని చుట్టుముట్టిన వరద నీరు**

ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామంలోని ఇల్లు కూలిపోయింది. కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. వెంకటాపురం మండల కేంద్రంలోని రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి బీసీ బాలుర వసతి గృహం వరద చుట్టుముట్టింది. దీంతో విద్యార్థులు హాస్టల్? నుంచి బయటికి రాక అందులోనే ఉండిపోయారు. వెంకటాపురం-భద్రాచలం ప్రధాన మార్గంలో యాకన్న గూడెం గ్రామ సమీపంలో రాళ్లవాగు వంతెన తాత్కాలికంగా వేసిన దారి వరద ప్రవాహానికి కోతకు గురైంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదకరంగా ఉప్పొంగుతున్న బొగత జలపాతం : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు జిల్లా వాజేడు మండలం వెంకటాపురం గ్రామంలోని బొగత జలపాతం ప్రమాదకరంగా ఉప్పొంగుతుంది. పై నుంచి భారీస్థాయిలో బొగతకు వరద నీరు చేరడంతో ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. జలపాతం ఉప్పొంగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హెచ్చరిక బోర్డులను పోలీసులు ఏర్పాటు చేశారు. జలపాత సందర్శనకు ఎవరినీ అనుమతించట్లేదు.



## పేద ముస్లింల అభివృద్ధికి కృషి

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**- ఇళ్లు, రేషన్ కార్డులు జారీ**

**టీ మీడియా జులై 23 ఖమ్మం** :పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం నగరానికి 4 పక్కల 4 ఖబరస్తాన్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, గత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హయాంలో ఖబరస్తాన్ ల ఏర్పాటుకు కృషి చేసి భూమి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారని మంత్రి ప్రశంసిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరంలో అవసరమైన చోట ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఖబరస్తాన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలని మంత్రి అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఖబరస్తాన్ లకు కాంపౌండ్ వాల్, షెడ్, బోర్ వెల్ ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఫైర్ స్టేషన్ వద్ద కోటి రూపాయలు ఖర్చు చేసి షాది ఖానా నిర్మించామని, ప్రస్తుతం ఆ షాదీ ఖానా మరమ్మతులకు నిధులు కేటాయించామని, ఆ పనులు పూర్తి చేసి హజ్ హౌస్ క్రింద, ముస్లిం కమ్యూనిటీ మీటింగ్ హాల్ గా వినియోగించాలని మంత్రి తెలిపారు. గతంలో రెండు షాదిఖానాల నిర్మాణానికి రెండు కోట్లు చొప్పున 4 కోట్ల రూపాయలు మంజూరు చేసామని మంత్రి గుర్తు చేశారు. ముస్లిం మత పెద్దలందరూ కూర్చుని, అనువైన స్థలం చూపిస్తే షాదిఖానా నిర్మాణం చేపిస్తానని మంత్రి అన్నారు.లక్షల ఎకరాలలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ ముస్లింల అభివృద్ధికి వినియోగించేలా ప్రభుత్వం నుంచి కార్యాచరణ చేపడతామని అన్నారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో 10 శాతం తప్పనిసరిగా ముస్లింలు ఉండాలని అన్నారు.గుడిసెలో ఉండే ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 శాతం పేద ముస్లిం యువతకే అవకాశం కల్పించేందుకు చర్యలు

మిగతా 3లో

## కాంగ్రెస్లోకి ‘కొండబాల’?



**టి మీడియా,జూలై 23,మధిర** :మాజీ ఎమ్మెల్యే , తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుత్వరలో కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలిసింది.మధిరకు సోమవారం వచ్చిన డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కను కలిసిన ఆయన పార్టీలో చేరికపైచర్చించినట్లు సమాచారం. ఉమ్మడి ఏపీలో మధిరఎమ్మెల్యేగా గెలిచిన కోటేశ్వరరావు భద్రాచలం ట్రస్ట్బోర్డు చైర్మన్ గా, డీసీసీబీ చైర్మన్ గానూ పనిచేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్ పదవి దక్కించుకున్నారు.

మిగతా 3లో

## సింగరేణి కార్మికులను ఆదుకోండి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**టీ మీడియా, జులై 23 ,భద్రాద్రి కొత్తగూడెం** : సింగరేణి సంస్థలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ ఇన్‌చార్జి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆయన నేతృత్వంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతినిధి బృందం చేసిన విజ్ఞప్తికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం

మిగతా 3లో

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**-భాషబోయిన వీరన్న**



**టీ మీడియా,జులై 23,పాలేరు ప్రతినిధి**
:తిరుమలాయపాలెం మండల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న విజ్ఞప్తి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు పొంగినప్పుడు నీటి ద్వారా పాములు తేళ్లు విషపురుగులు కొట్టుకొని వచ్చి వాటి ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉందని భాషబోయిన వీరన్న సూచించారు ఎవరు చేపల వేటకు వెళ్లొద్దని ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి లోతట్టు ప్రాంత వాసులు చిన్నా పెద్దా అందరూ ప్రత్యేకంగా జాగ్రత్తలు పాటించండి అత్యవసర పరిస్థితులు అయితే తప్ప బయటకి వెళ్ళొద్దని సూచించారు ఏదైనా అవసరమైతే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించండి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని వారికి విజ్ఞప్తి చేశారు మరియు వర్షం వల్ల మంచినీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది ప్రతి ఒక్కరూ కాశి వడపోసిన మంచినీరు త్రాగాలి లేకపోతే అంటు వ్యాధులు ప్రభల్లే అవకాశం ఉంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు.



# మానవత్వం మరిచిన తండ్రి

**-కూతురు పై క్రూరత్వం**

**టి మీడియా,జులై 23, పినపాక ప్రతినిధి:**
కన్న కూతురిని పదేపదే కాలుతో తన్నిన తండ్రి.. కేసు నమోదు చేసిన పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో కన్న కూతురిని కాలుతోతన్నిభయభ్రాంతులకు గురిచేసిన తండ్రిపై కేసు నమోదు చేసిన పోలీసులుఐటీసీలో పనిచేసే వ్యక్తి తన కూతురు మైనర్ బాలికను కాలుతో తన్నుతూ భయభ్రాంతులకు గురి చేయగా 1098 చేల్డ్ హెల్ప్ లైన్‌కి ఫిర్యాదు చేసిన తల్లివిచారణ చేపట్టి బాలిక తండ్రిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన ఐసీడీఎస్ సూపర్వైజర్ సక్కుబాయి




# విద్యాసంస్థల బంద్ విజయంవతం

**- పాల్గొన్న చాపల వెంకటేష్**

**టి మీడియా,జులై 23,ఖమ్మం :**
వామపక్షాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు పిలుపునివ్వడంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని ప్రతి పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు బంద్ ను జయప్రదం చేశారు. ఎం వెంకటాయపాలెంలోని స్కూల్ బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాపల వెంకటేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం చేసిన తప్పులు తాము చెయ్యబోమని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల అదే వైఖరిని కొనసాగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం అవుతున్నా విద్యారంగ సమస్యలపై కనీస సమీక్ష నిర్వహించలేదు, విద్యాశాఖ మంత్రిని నియమించలేదు అని మండి పడ్డారు. అంతేకాకుండా విద్యారంగంలో ఖాళీగా ఉన్న అన్ని ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్స్ చార్జీలను, స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ ఇవ్వాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, నాగ, వెంకటేష్, గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బందు విజయవంతం




**-గాదె వరుణ్ కుమార్**

**టీ మీడియా జులై 23 పాలేరు ప్రతినిధి**
:రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ సందర్భంగాతిరుమలాయపాలెం మండల పరిధిలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంధును ఎస్ఎఫ్ఐ పి డి ఎస్ యు విద్యార్థులు నిర్వహించారు మండలంలోని పిండిప్రోలు జల్లెపల్లి,హైదర్ సాయిపేట పడమటి తండా,కొక్కిరేణి ఎర్రగడ్డ, కాకరవాయి బీరోలు,తాళ్ళచెరువు సుబ్లేడు,దమ్మాయిగూడెం పాతర్లపాడు బచ్చోడు తదితర గ్రామాలలో విద్యార్థులు బందు పాటించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ, డిఈఓ, పోస్టు భర్తీ చేయాలి, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి మరియు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలోమౌలిక సదుపాయాలు కల్పించడానికి నిధులు ఇవ్వాలి, పెండింగ్ మేస్ చార్జీలు విడుదల చేయాలి, గురుకులాలలో ఆ శాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చలార్స్ పోస్టులు భర్తీ చేయాలి, పెండింగ్ లో ఉన్నా స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెబుతున్న పట్టించుకోవటం లేదు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొచ్చి పేద విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మండలంలో స్కూల్లో విద్యార్థులను బట్టి ఉపాధ్యాయులు నియమించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు మధ్యాహ్నం భోజనం వండే వర్కర్లకు బిల్లులు చెల్లించాలని గురుకుల హాస్టల్ కి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని మేస్ చార్జీలను పెంచాలని ఫీజు రియంబర్స్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యస్ యఫ్ఐ మండల కమిటీ సభ్యులు మాచర్ల మధు గౌతమ్ నవీన్ రాము వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరును ముంచెత్తిన వరద

**-ప్రధాన రహదారిపై నీరు**

**టి మీడియా, జూలై 23, పినపాక ప్రతినిధి:**
మణుగూరు మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులన్నీ జలమయమయ్యాయి.కోడిపుంజుల వాగు, ఇసుక వాగు, మెట్ల వాగు కు వరద నీరు భారీగా చేరడంతో, బుధవారం ఉదయం భగత్ సింగ్ నగర్, ఆదర్శనగర్, అశోక్ నగర్, లెనిన్ నగర్ లోని లోతట్టు ప్రాంతాల ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. గిరిజన బాలుర, బాలికల హాస్టల్ లోకి వరద నీరు చేరడంతో , అధికారులు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మణుగూరు ఉపరితల బొగ్గు గనులలో వరద నీరు చేరడంతో లక్ష 90 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీతకు, 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.

# కారేపల్లి విద్యాసంస్థల బంద్ విజయవంతం

**విద్యకు బడ్జెట్‌లో పెరగని నిధులు**

**టీ మీడియా,జులై23, సింగరేణి (కారేపల్లి):**
విద్యా సమస్యలపై బుధవారం విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ కారేపల్లిలో విజయవంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థలను బంద్ చేయించారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్, ఆదెర్ల వినయ్ లు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ విద్యను రక్షించుకోవాలని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్, సంపత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యూఎస్పీసీ డిమాండ్**

**టీ మీడియా,జులై23, సింగరేణి (కారేపల్లి):**
విద్యారంగంలో ఏళ్ల తరబడి పేరుకపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న జీవో నెం. 25 సవరించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధించాలని వినతిలో కోరారు. ఈసందర్బంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ గడువుతీరని దానిపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పదవీ విరమణ ఉపాధ్యాయుల బెనిఫిట్స్, పెండింగ్ లో ఉన్న డిఏ ల విడుదల చేయాలని పీఆర్సీ రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 కారణంగా చాలా మంది స్థానికత కోల్పోయారని వారికి న్యాయం చేయాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు బానోత్ రాందాస్, కేవీ కృష్ణారావు, బానోత్ మంగీలాల్, ఎం.హరీష్, బీ.శ్రీనివాసరావు, అజ్మీర బన్సీలాల్, అజ్మీర వీరునాయక్, నాగలక్ష్మి, ఫణికుమార్, రామకృష్ణ, అజ్మీర దారు, చిట్టిబాబు, రాంబాబు, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**-పిడిఎస్ యు నాయకులు కొక్కిరేణి గోపి**

**టీ మీడియా ,జులై 23 ,పాలేరు ప్రతినిధి:**



కూసుమంచి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు.కూసుమంచి మండల పిడిఎస్ యు నాయకులు కొక్కిరేణి గోపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలు,కంసలి తండా, కోక్యాతండా ప్రాథమిక పాఠశాలలను బంద్ చేయించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఈఓ,డిఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేసి,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టి, నిధులు కేటాయించాలని, పెండింగ్ మెస్ బిల్లుల చెల్లించాలని కోరారు.గురుకులాలలో ఆ శాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు.పెండింగ్ స్కాలర్ షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని చెప్పారు.విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుందని,ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు సురేష్,వినయ్ పాల్గొన్నారు.

